# కోటుగుండీలు

'హరనాథ్'

"ఏమండీ, మిమ్మల్నే, పొద్దుటి రుసరుసలు కట్టేయా? సరి—ఇంతోటి సొంపుకి ఈల వెయ్యడం ఒకటి, పడకగదిలో ఎవరూ ఈల వెయ్యరు. ఇంతకీ నేను సరిగ్గా మాటాడలేను. అంతమాత్రాన నన్ను హేళనచెయ్యకండి. ఒకప్పుడు మీరంటే నాకు మంచి అభిప్రాయం ఉండేది. కాని ఎందుకు, ఈ మధ్యని మీరు మరీ పెచ్చు మీరిపోతున్నారు."

"మిమ్మల్ని పడుకోనివ్వాలా!"

నేను పడుకోనివ్వను. మీతో మాటాడ్డానికి నాకిదే సమయం. చెప్పిందంతా వినితీరాల్సిందే. రోజల్లా అరవచాకిరి, రాత్రిమాటాడకూడదుట. ఇంతకీ నేనెప్పుడైనా నోరు తెరిచేనూ! దేవుడికెరుక."

"ఇన్నాళ్ళకి ఏదో కోటుగుండీ ఒకటి ఊడిపోయిందని పొద్దున్నల్లా పెంకులెగిరిపోయేట్టు గావుకేకలు పెట్టాలా."

"కేకలు పెట్టలేదూ"

"ఆ, మీకు కోపం వచ్చినప్పుడు ఏంచేస్తున్నదీ తెలీదు."

"కోపం రాలేదుట, పాపం!"

"చివరికి, నాకు 'కోపంరావడం' అంటేకూడా ఏమిటో తెలీదన్నమాట. సరిలెండి, మీతో ఇన్నాళ్లు కాపరంచేసి కోపం ఏమిటో తెలియని దద్దమ్మను కాను."

"మీకు కోపం రావడానికి కోటుగుండీ తప్ప మరేమీ దొరకలేదల్లేవుంది. మరోకొంతమంది పెళ్లాలుంటే తెలిసివచ్చును అయ్యగారికి నే చేస్తున్నచాకిరి. ఖాళీగా ఉన్నప్పుడు సూదీదారం పట్టుకోని గడియ ఉందా నా బ్రతుకులో. మీరూ, మీ పిల్లలు కలిసి నన్నొక చాకిరీమనిషిని చేసేసారు. ఇంతాచేస్తే ఫలంఏమిటి — ఎప్పుడో కోటుకిగుండీ ఒకటి తెగిపోయిందట—'ఆ' ఏమిటండీ 'ఆ', వినండి చెప్తున్నాను. మీ గుండీలకి నేను తీసుకున్నజాగ్రత్త ప్రపంచంలో ఏ మొగుడి గుండీలుకూడా పొందలేదు. ఏమీ అక్కర్లేదు. నేను కాపరానికి రాకముందు అబ్బాయిగారి కోటుకెన్ని గుండీలుండేవో. నే తప్పుపని చేసాను. ఆ కోటు దాచి ఉంచవల్సింది. తెల్సివచ్చేది."

"ఇప్పుడదంతా ఎందుకూ,' మీ కలాగే ఉంటుంది. కోపం వచ్చినప్పుడు నానా రట్టు చెయ్యడం, నేను జవాబు చెప్పేసరికి మాట వినిపించుకోకపోవడం, మీ మగాళ్ళంతా ఇంతే! ఆడదాని మాట వినిపించుకోరు."

"పెళ్ళానికి మొగుడి కోటుగుండీలు తప్ప మరేమీ లేదుట ప్రపంచంలో. పెళ్ళంటే తమకి చాలా గొప్ప అభిప్రాయం ఉందండి. ఆడవాళ్ళకే ఈ సంగతి తెలిస్తే—ఏమిటో కోటుగుండీలతోనూ, వంటచాకిరితోనూ—వాళ్లు, చస్తే, ఎంత మంచివాడినైనా పెళ్ళి చేసుకుంటారూ!

"మరేమిటి చేస్తారా"

"పెళ్లి కాకపోతే చాలు ఏమైనా చేస్తారు."

"అసలు ఆ గుండీ ఊడిపోయిందా, ఏమన్నానా! దీనిగురించే దెబ్బలాడడానికి మీరే లాగేసి ఉంటారు. లేకపోతే ఎలాగ వచ్చేసిఉంటుంది. మీ గుండీలకి నాలాగ ఇంకెవరైనా బానిసత్వం చేసారూ! అలాంటప్పుడు ఎందు కూడిపోవాలంట."

"సరిలెండి, ఇంకెంతకాలం, మీ కోపాలు తాపాలుతో నా జీవితం ఆఖరుకావస్తున్నాది (కళ్లు తుడుచుకుంటూ) నవ్వండి, ఇంకా నవ్వండి.

---

* ఆనందవాణి

# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం. 1583

12, తంబుచెట్టి వీధి, మదరాసు_1

★

[ప్రచురణ : ప్రతి ఆదివారం]

సాలుచందా .... రు. 14/-

అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ అర్ధసంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు.

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం.

## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే టప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలపవలెను. లేకుంటే జవాబు ఆలస్యమవుతుంది. మనియార్డరు "మేనేజరు, ఆనందవాణీ ఆఫీసు, 12 తంబు శెట్టివీధి, జి.టి. మద్రాసు" అని వ్రాయవలెను. వ్యక్తులపేర పంపవద్దు.

—మేనేజరు.


మరేంచేస్తారులెండి—ఏ కోశాన్నయినా నామీద అభిమానం ఉంటేకదూ నాకుతెలుసు నేను రోజు రోజుకీ హరించి పోతున్నానని. నేను చస్తే (వెక్కుతూ) మీ రెండోపెళ్ళాం గుండీ లెలాగు కుడుతుందో చూస్తానుకదూ! అప్పుడెలాగు నన్ను గురించి ఆలోచిస్తారు. అప్పుడు గుండీ అన్నది కోటుకి తగలడి ఏడుస్తుందా ఏమిటి."

"నేను పగ తీర్చుకుంటున్నానా! అయ్యో నా ఖర్మ తగులడ! ఇప్పటివరకు ఎవ్వరూ ఆ ముక్క నన్ననలేదండి "

"ఏమంటారూ, నా సంగతిపైవాళ్ళకి తెలీదనా"

"తెలీకేం, ఛీ! నిలువెత్తు బంగారం పోస్తే మళ్లీ మీతో కాపరం చేస్తానా. మీలాగే నేను కూడా ఇంట్లో రట్టుచేస్తూఉంటే ఈ కాపరం ఏనాడో గంగలో కలిసేది. మీకు బుద్ధిచెప్పే పెళ్ళాం రావలసింది, అప్పుడు తెలిసొచ్చేది. నేను తెలివితక్కువతనంచేత ఏమీ అనకపోబట్టి మీ ఆటలు సాగుతున్నాయి."

"పిల్లలు మిమ్మల్ని చూసి మాబాగా బాగుపడతారు. ఆ మగపిల్లలు కూడా మీలాగే తయారవుతారు. లేకపోతే ఆదివారంపూట పండుగనాడు ఉదయాన్నే ఏమిటా గావుకేకలు, బుద్ధిలేకపోతేసరి, ఇంతాచేస్తే కోటుగుండీ గురించి."

"నోరు మూసుకోవాలా."

"ఎందుకు మూసుకోవాలి. నేను నోరుమూసుకోను. నా మతి కాస్తా తగలడి ఈ దిక్కుమాలిన కోటుగుండీకోసం నేను చచ్చినా బాధలేదుగాని నోరుమూసుకోవాలట ఈ మగాళ్ళకున్న పొయ్యేగాలమే ఇది."

"నాకుమాత్రం తెలీదేంటి, ఇకముందు మీ కోటుగుండీలు తెగి రాలిపోవాల్సిందేగాని నా ప్రాణంపోతే మళ్లీ అవి కుట్టానా! అప్పుడేం చేస్తారో చూస్తానుకదూ! ఎవరినైనా తెప్పించి కుట్టించుకుంటారా! ఏం భయపెట్టున్నారండి నన్ను మీ కోటుగుండీలకి బానిస నయిపోయాను నేను చివరికి. నేను బ్రతికి ఉండగా ఇంకొకళ్ళి రానిస్తానా నే చచ్చింతర్వాతగాని—ఆ అదృష్ట మెన్నాళ్ళకో నాకు—అబ్బా! ఏమిటండీ అంత గుర్రు పెట్టున్నారు."